## ఎన్నికలు పరిశీలకులను సన్మానించిన కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి):** జిల్లాలో గ్రామపంచాయతీ ఎ న్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో విజయ వం తంగా పూర్తి అయినందున గురువారం క్యాంపు కార్యాల యంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, వ్య య పరిశీలకులు విజయలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శాలు వాతో సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ కూడా పాల్గొన్నారు.








ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 19-12-2025 | పేజీలు: 16


# కాంగ్రెస్ జోష్



- సత్తా చాటిన హస్తం పార్టీ మద్దతు దారులు
- సింహ భాగం సర్పంచ్ స్థానాలు కైవసం
- ద్వితీయ స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్ అభ్యర్థులు
- తృతీయ స్థానంలో నిలిచిన స్వతంత్రులు
- బోణీ కొట్టిన బీజేపీ మద్దతుదారులు

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయ ధంకా మోగించారు. మొదటి రెండు విడుతల్లో సత్తా చాటిన హస్తం పార్టీ అభ్యర్థులు మూడో విడుత లోనూ అదే ఉత్సాహం కనబరిచారు. జిల్లాలో మొత్తం 306 పచాయతీలు ఉండగా, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించారు. మొదటి విడుత పంచాయతీ ఎన్నికలు ఈ నెల 11వ తేదీన నిర్వహించగా, రెండో విడుత 14వ తేదీన, మూ డో విడుత 17వ తేదీన నిర్వహించారు. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా మంచిర్యాల నియోజక వర్గం పరి ధిలోని హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలతో పాటు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజక వర్గం పరి ధిలోని మంచిర్యాల జిల్లా జన్నారం మండలాన్ని ఎంపి క చేయగా, మొత్తం 90 సర్పంచ్ స్థానాలను అధికారులు గుర్తించారు.

2లో

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం ముట్టడి

- పలువురు నేతల అరెస్ట్ పోలీ స్ స్టేషన్‌కు తరలింపు
- మోడీ ప్రభుత్వానికి పరిపాలించే చేతకాక ప్రతిపక్షాన్ని వేధింపులకు గురి చేస్తున్నారు
- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రె డ్డి, డిసీసీ అధ్యక్షుడు జాదవ్ నరేష్

8లో



10లో

## ఘనంగా శివాలయం వార్షికోత్సవం

# కాంగ్రెస్‌లో జోష్...!

అలాగే రెండో విడుతలో బెల్లంపల్లి నియోజక వర్గం పరిధిలోని తాండూరు, బెల్లంపల్లి, నె న్నెల, భీమిని, వేమనపల్లి, కన్నెపల్లి, కాసిపేట మండ లాల్లో మొత్తం 114 స్థానాలను గుర్తించారు. అలాగే మూడో విడతలో భాగంగా చెన్నూరు నియోజక వర్గం పరిధిలోని కోటపల్లి, చెన్నూరు, భీమారం, జైపూర్, మం దమర్రి మండలాల్లోని 102 పంచాయతీలను గుర్తిం చారు. మూడు విడతల్లోని మొత్తం స్థానాల్లో వివిధ కా రణాల చేత నాలుగు పంచాయతీల్లో ఎన్నికలు జరుగ లేదు. ఇందులో దండేపల్లి మండలంలోని గూడెం, నె ల్కి వెంకటాపూర్, వందురుగూడతోపాటు వేమనపల్లి మండలంలోని రాజారం పంచాయతీలు ఉన్నాయి. మి గిలిన 302 పంచాయతీల్లో హస్తం పార్టీ మద్దతు తె లిపిన అభ్యర్థులు తమ సత్తా చాటారు. ఏకంగా 62 శాతం మెజారిటీ సాధించడం ద్వారా పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేశారు. పంచాయతీ ఎన్నికల విజయం తో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫుల్ జోష్‌లో ఉన్నారు. మూడు విడుతల పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు సింహ భాగం స్థానా లను కైవసం చేసుకోవడం ద్వారా తమ సత్తాను చా టారు. మూడు విడతల్లో మొత్తం 186 స్థానాలను కైవ సం చేసుకొని విజయ ఢంకా మోగించారు. మొదటి వి డతలో నాలుగు మండలాల్లోని 87 స్థానాల్లో 53 సీట్ల ను కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా, రెండో విడుతలో ఏడు మండలాల్లోని 113 స్థానాల్లో 81 సీట్లు, మూడో విడుతలో ఐదు మండలాల్లోని 102 స్థానాలకు గాను 52 సీట్లను సొంతం చేసుకొని విజయ దుందుభి మోగించారు. జిల్లాలో జరిగిన మూడు విడుతల పంచాయతీ ఎ న్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ద్వితీ య స్థానానికే పరిమితం అయ్యారు. మొత్తం 302 స ర్పంచ్ స్థానాలకు గాను కేవలం 57 స్థానాల్లో విజ యం సాధించి తమ ఉనికిని కాపాడుకున్నారు. మొద టి విడతలో 87 స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు 16 సీట్లు సాధించగా, రెండో విడతలోని 113 స్థానాల్లో 25 సీట్లు, మూడో విడతలోని 102 స్థానాలకు గాను 16 సీట్లు సాధించారు. ముఖ్యంగా బీఆర్ఎస్‌కు కంచు కోటై న మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి, లక్షె ట్టిపేట మండలాల్లోనూ ఆ పార్టీ బలపరిచిన అభ్య ర్థులు పెద్దగా రాణించలేదు. అలాగే రెండో విడుతలో బెల్లంపల్లి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్న య్య సొంత మండలమైన నెన్నెలతోపాటు నియోజక వర్గ కేంద్రమైన బెల్లంపల్లిలోనూ ఆశించిన మేర ఫలి తాలు రాలేదు. ప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రాతినిథ్యం వహించిన చెన్నూరు ని యోజక వర్గంలోనూ సత్ఫలితాలు లభించలేదు. ఎన్నిక లకు ముందు చివరి రెండు రోజులు బాల్క సుమన్ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించినప్పటికీ ఓట ర్లు కనికరించలేదు. ఫలితంగా పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు దారులు ద్వితీయ స్థానంతో సరిపె ట్టుకోవలసి వచ్చింది. ఇక బీజేపీ గతంలో ఎన్నడూ లే ని విధంగా ఈసారి పంచాయతీ ఎన్నికల్లో పలు స ర్పంచ్ స్థానాలను సాదించడం ద్వారా బోణీ కొట్టింది. మొదటి విడుత ఎన్నికల్లో ఆ పార్టీ బలపరిచిన అభ్య ర్థులు ఐదారుగురు విజయం సాధించడంతో బీజేపీ ముఖ్య నేతలు ఆనందోత్సాహాల్లో తేలియాడుతున్నారు. ఈ ఎన్నికల్లో సాధించిన విజయమే రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లకు రెఫరెండం అనే వ్యాఖ్యలు ఆ పార్టీ నాయకుల ద్వారా వినిపిస్తున్నాయి. అయితే రెండు, మూడు వి డతల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు ఒక్క స్థానాన్ని కూడా గెలవకపోవడం ఆ పార్టీ నాయకులకు మింగుడు పడటం లేదు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవం కొరకు యాజమాన్యం కేటాయించే నిధులను తగ్గించడం అమానుషం

**గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి**



**మంచిర్యాల, 18,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి అత్యంత వైభవంగా పండుగ వాతావరణం గా నిర్వహించుకునే సింగరేణి దినోత్సవాన్ని సింగరేణి యాజమాన్యం ప్రతి ఏడాది ఉత్సవాలకు కేటాయించే నిధులను 25 శాతానికి తగ్గించి కేటాయించడాన్ని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసిగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సింగరేణి దినోత్సవాన్ని పండుగల నిర్వహించు కునేవారని దీనికి యాజమాన్యం శ్రీరాంపూర్ డివిజన్లో 3 లక్షల 30 వేల నిధులను విడుదల చేసేదని, దీనితో యాజమాన్యం సింగరేణి కార్మికుల కుటుంబాలకు ముగ్గుల పోటీలు, ఆటలు, కార్మికుల పిల్లలకు వెల్ బేబీ షోలు నిర్వహించి పండుగ వాతావరణం సృష్టించి వారికి బహుమతులు ప్రధానం చేసేవారని తెలిపారు. కానీ దీనికి విరుద్ధంగా యాజమాన్యం ఇటీవలే శ్రీరాంపూర్ డివిజన్ కి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేవలం 60 వేలను మాత్రమే మంజూరు చేయాలని నిర్ణయించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికులు ప్రకృతికి విరుద్ధంగా ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థను లాభాల బాటలో తీసుకువచ్చి ప్రతి ఏటా కార్మికులు వారి కుటుంబాలు సింగరేణి దినోత్సవాన్ని పండగల చేసుకునే తరుణంలో యాజమాన్యం ఏకపక్షంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు నిధులను తగ్గించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ వేలకోట్ల రూపా యలను సంబంధంలేని ఇతర జిల్లాలకు కేటాయిస్తున్నారని, సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవాలకు నిధులను తగ్గించడం సరికాదన్నారు. వెంటనే యాజమాన్యం గతంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవం విడుదల చేసిన నిధుల కంటే అదనంగా నిధులను మంజూరు చేసి సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సవాల మధ్య సింగరేణి దినోత్సవ వేడుకలు జరుపుకునేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు సహాయ కార్యదర్శి మోత్కూరు కొమురయ్య పాల్గొన్నారు.



## బీమారంగంలో విదేశీ పెట్టుబడుల పెంపు దేశానికి హానికరం

**మంచిర్యాలలో బీమా ఉద్యోగులు, అధికారుల నిరసన ప్రదర్శన**

**మంచిర్యాల, 18,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను పెంచితే దేశ ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయని, కావున సదరు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిమాండు చేసారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా గురువారం మంచిర్యాల పట్టణం లోని బీమా ఉద్యోగులు, అధికారులు ఎల్ఐసి ఆఫీసు ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు.ప్రభుత్వరంగ బీమా సంస్థలను బలహీన పరచాలనే కుట్రలో భాగంగానే.. కేంద్ర ప్రభుత్వం బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని పెంచుతున్నదని ఈ సందర్భంగా నాయకులు ఆరోపించారు. ఈ మేరకు బీమా చట్టసవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిందన్నారు. దేశంలోని ప్రముఖ ఆర్థిక వేత్తలు, రాజ్యాంగ నిపుణులు విదేశీ పెట్టుబడుల పరిమితిని పెంచడం తగదని హితవు పలుకుతున్నా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నదని వారు ఆరోపించారు. స్వదేశీ మంత్రం జపించిన నేతలు నేడు విదేశీ కంపెనీలకు గులాంగిరి చేయడాన్ని దేశ ప్రజలు హర్షించరని విమర్శించారు. దేశ ప్రజల కష్టార్జితాన్ని విదేశీ కంపెనీలకు ధారాదత్తం చేయడం ఏరకపు దేశభక్తి అవుతుందని వారు ప్రశ్నించారు. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి ప్రజలే స్వయంగా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటం.. ప్రజల హక్కులను కాపాడే దేశభక్తియుత పోరాటమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయూ కరీంనగర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి ఆర్. రాజేశం, మంచిర్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎ. తిరుపతి రెడ్డి, ఎం. రామదాసు, అధికారుల సంఘం నాయకులు సంజీవయ్య, సత్యప్రసాద్, రమేష్ బాబు, సంజీవ్, రవికాంత్, విక్రం రెడ్డి, చరణ్ కుమార్, సోనీ, హిమశ్రీ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అభయ ఆంజనేయ ఆలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**మంచిర్యాల, 18, డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):** శ్రీరాంపూర్ విలేజ్ అల్లూరి సీతారామరాజు(ఏఎస్ఆర్) నగర్ లో అభయాంజనేయా లయం ప్రాంగాణంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ను భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములు బుదవారం అర్ధ రాత్రి వరకు అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్ఆర్ నగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు బోయిని కుమారస్వామి ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమాన్ని సంగనబట్ల నరహరిశర్మ గురుస్వామిచే నిర్వహించారు. అంతకు ముందు అయ్యప్ప, గణపతి, కుమారస్వాములు చిత్ర పటాలను కాలనీలో అయ్యప్పస్వాములు, భక్తులు శోభాయాత్రగా పూజా మందిరంకు తీసుకవచ్చారు. పడిపూజలో సింగిల్ విండో డైరెక్టర్ ధర్ని మధూకర్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సమితి శ్రీరాంపూర్ అధ్యక్షుడు బొడ్డు లచ్చన్న, రాష్ట్ర మీడియా ఇంచార్జి పీఆర్ఎ భాస్కర్ల రాజేశం, ఉపాధ్యక్షుడు రఘుపతి రావులు,అయ్యప్ప స్వాములు సామూహికంగా పడిపూజా, 18 కలశాలతో 18 రకాల పూలతో అభిషేకాలు, ఘణంగా పూజా నిర్వహించారు. భక్తులు భజనతో అఖండతో అయ్యప్ప స్వామిని ఆరాధించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సబ్యులు కొత్తగట్టు శ్రీనివాసచారి, ముల్కల రవికృష్ణ, అప్పయ్య, అప్పని నగేష్, రంగు అరుణ్కుమార్, సంపత్, ప్రసాదాచారి, ఆలయ కార్యదర్శి ముత్తె రాజయ్య, ఉపాధ్యక్షుడు పులిగిళ్ల లక్ష్మణ్రావు, కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

- పోలీస్ అధికారుల సేవలను అభినందించిన రామగుండం పోలీస్ కమిషనర్



**మంచిర్యాల, 18, డిసెంబర్( ప్రజా జ్యోతి):** క్రమశిక్షణ, అప్రమత్తతతో సమర్ధవంతమైన పోలీస్ బందోబస్తు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించగలిగామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ల పరిధిలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిగా శాంతియుత వాతావరణంలో ముగిశాయని సిపి తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సమర్థవంతమైన మార్గదర్శనం, ప్రోత్సాహం అందించి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ భూక్యా రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌ల సారథ్యంలో, అదనపు డీసీపీ (అడ్మిన్) కే .శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించారని కమిషనర్ అన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయం తో,దూరదృష్టి, సమర్థవంత మైన నాయకత్వం, కట్టు దిట్టమైన పర్యవేక్షణతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా సాగిందన్నారు. ఎన్నికలకు ముందు సమగ్ర ప్రణాళికలు రూపొందించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, మార్గదర్శక సూచనలు ఇవ్వడం ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు సజావుగా కొనసాగాయని కమిషనర్ వివరించారు. క్షేత్రస్థాయిలో అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, చిన్న సమస్యలకే ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించగ లిగామన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం, చెక్‌పోస్టులు, పికెట్స్, పెట్రోలింగ్, ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం, రౌడీ షీటర్లు మరియు ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయడం వంటి చర్యలు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభావవంతంగా నిలిచాయని తెలిపారు. డీసీపీలు స్వయంగా గ్రామాలను సందర్శించి అభ్యర్థులు, ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలు, చేయవలసిన మరియు చేయకూడని అంశాలపై అవగాహన కల్పించారని, నామినేషన్ నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలో పోలీసులు అత్యంత అప్రమత్తతతో పనిచేశారని తెలిపారు. చలినీ లెక్కచేయకుండా విధి నిర్వహణలో పాల్గొని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా సహకరించిన ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి కమిషనర్ హృదయపూర్వక ఈ సందర్భంగా శు భాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పోలీస్ సేవలు ప్రజలకు అండగా, రక్షణగా నిలుస్తున్నాయనే నమ్మకం ప్రజలలో మరింత బలపడుతోందని, ఇదే సేవాభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో రాబోయే ఎన్నికలలోను, శాంతిభద్రతల పరిరక్షణలోను, నేరాల నియంత్రణలోను, ప్రజల భద్రతలోను అందరూ సమన్వయంతో సేవలందించాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికల విధులలో మరణించిన ఉద్యోగులకు ప్రగాఢ సంతాపం

జిల్లా ఎన్నికల అధికారి ( కలెక్టర్) వెంకటేష్ ధోత్రే



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** ఎన్నికల విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ పరుస్తున్నామని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా చెల్లించుట కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మిషన్ భగీరథ ఎ. ఈ. కట్ట రాజు ఎన్నికల విధి నిర్వహణలో మృతి చెందారని తెలిపారు. రాష్ట్రంలో 11 వేల 497 సర్పంచ్, 85 వేల 955 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగగా 1 వేయి 205 సర్పంచ్ స్థానాలు, 25 వేల 848 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని, 3 దశలలో జరిగిన ఎన్నికలలో 85.30 శాతంతో 1 కోటి 35 లక్షల 23 వేల 137 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారుల పాత్ర అభినందనీయమని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇతర జిల్లా అధికారుల నుండి నేరుగా నివేదికలు పొందేందుకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, జిల్లా స్థాయిలో ఎన్నికల పరిశీలన కొరకు పరిశీలకులను నియమించి పటిష్టంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి తగిన సూచనలు చేసేందుకుగాను రాష్ట్ర స్థాయిలో స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శాంతి, భద్రత, సౌహార్ద వాతావరణాన్ని కాపాడేందుకు బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలను విధించడం జరిగిందని, రూల్-15 ప్రకారం పోటీ లేని ఎన్నిక ఫలితాన్ని ప్రకటించే ముందు, ఒంటరి పోటీదారులు, ఉపసంహరించుకున్న అభ్యర్థుల నుండి పొందవలసిన నిర్దిష్ట ఫార్మాట్లను తప్పనిసరిగా పొందాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఫలితాల ప్రకటనకు ముందు రిటర్నింగ్ అధికారుల ద్వారా తప్పనిసరిగా పాటించవలసిన అధికారిక నిర్ధారణ విధానాన్ని నిర్దేశించడం జరిగిందని, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా అనుకోని ఘటనలు సంభవించిన వెంటనే తక్షణమే పరిష్కరించడం జరిగిందని, మద్యం దుకాణాల మూసివేత, పోలింగ్ కేంద్రాల లోపల, బయట చోటు చేసుకున్న అనుకోని ఘటనలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై జోనల్ అధికారుల నుండి ప్రత్యక్ష సమాచారాన్ని సేకరించి, వాటిని వెంటనే గమనించి ఆలస్యం లేకుండా పరిష్కరించడం జరిగిందని తెలిపారు. 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయినందున ఆదర్శ ప్రవర్తనా నియమావళి సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని తెలిపారు

# లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు

రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 18, డిసెంబర్( ప్రజా జ్యోతి ):** ఈ నెల 21 ఆదివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియు తంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు. రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చని తెలిపారు. "రాజీయే రాజమార్గం" చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశం ద్వారా ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని కమిషనర్ సూచించారు. మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి, రాజీ పడదగిన కేసులను గుర్తించాలి. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ ఈ సందర్భంగా సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు.

**లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు....**

– ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం. లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పు గా పరిగణించబ డుతుంది. ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది."ప్రజలు, పోలీస్‌లు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే, చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మాలి కుల నాయకులకు ఘన సన్మానం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:** వాంకిడి మండల మహాత్మా జ్యోతిబా పూలే మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మాలి కుల నాయకులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి బెండరే కృష్ణాజీ బంబారా, వాడుగురే సంతోష్ సమేల, మోహుర్లే బాపూజీ సరండి, నాగోషె భాగ్యశ్రీ, అన్నారావ్ ఎన్నిక కాగా, అలాగే 12 మంది సభ్యులు ఉపసర్పంచ్లుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాలి మహా సంఘా ఉప అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో మాలి సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో లో విజేతలను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. మాలి కులానికి ఈ విజయం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత రాజకీయ ప్రాధాన్యం పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల, 18, డిసెంబర్( ప్రజా జ్యోతి): దేశ చరిత్రలో ఈ రోజును ఒక చీకటి రోజుగా భావిస్తున్నానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం తీవ్రంగా వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో మహాత్మా గాంధీ గారి పేరును తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గాంధీని చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 1948 లో గాడ్సే మహాత్మా గాంధీని శారీరకంగా హత్య చేశాడని, అయితే ఈ రోజు మోదీ ప్రభుత్వం ఆయన ఆలోచనలతో పాటు ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందని ఎంపీ అన్నారు. కోట్లాది పేదలకు జీవనాధా రంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ఎంత మాత్రం సరికాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేయడం లేదని, మోడీ సర్కార్ కేవలం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను దేశంపై బలవంతంగా అమలు చేస్తున్నారని, 2047 లో వికసిత్ భారత్ లక్ష్యంగా కాకుండా “గాంధీ ముక్త భారత్ 2047” చేయాలనే ఉద్దేశంతోనే మోడీ ప్రభుత్వం ముందు కెళ్తోందని గడ్డం వంశీకృష్ణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాంధీ ఆలోచనలు, విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదులని, వాటిని ఎవరూ చెరిపివేయలేరని ఆయన స్పష్టం చేశారు.

## భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్



మంచిర్యాల, 18, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని పురస్కరించుకొని రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి మంచిర్యాల కేంద్రంలో ప్రారంభం కాబోతున్న అటల్ బిహారీ వాజ్పేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ లను బిజెపి జిల్లా అధ్యక్షులు నగనూరు వెంకటేశ్వర్ గౌడ్ గురువారం ఆవిష్కరించారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఉన్న యువకులు అందరూ పెద్ద ఎత్తున ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనాలని, యువకులు క్రీడల్లో రాణించాలని శారీరక దృఢత్వం కలిగి ఉండడానికి క్రీడలు చాలా దోహదపడతాయని బిజెపి జిల్లా అధ్యక్షులు అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వెరబెల్లి రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమైన క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. యువకులందరూ ఈ టోర్నమెంటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఇషికా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ ఆధ్వర్యంలో స్లేట్ హై స్కూల్లో వర్క్ షాప్

జన్నారం,డిసెంబర్18(ప్రజాజ్యోతి): ఇషికా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ జన్నారం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో గురువారం రోజున వెబ్ డిజైనింగ్ మరియు యాప్ డెవలప్మెంట్ పై స్కూల్ స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. విద్యార్థులు వర్క్ షాప్ లో పాల్గొని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకున్నారు. ఇషికా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ వ్యవస్థాపకులు రఘు వర్మ మరియు సీతవో వంశీ లు విద్యార్థుల కు హాండ్స్ ఆన్ విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మెన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలుఎంతగానో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రజిత రెడ్డి, హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి, స్లేట్ ఎక్సలెన్సు ప్రిన్సిపల్ షిరీన్ , ఐటి ఉపాధ్యాయులు కిరణ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు

## రాజీ మార్గమే రాజ మార్గం : జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్



ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి: ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను జిల్లాలోని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వివాదాలు పెంచుకుంటూ పోతే జీవితకాలం కొనసాగుతాయని, అదే రాజీకి సిద్ధమైతే వెంటనే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటూ రాజీ మార్గమే రాజ మార్గం అని ఎస్పీ స్పష్టం చేశారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ వరకు ఆసిఫాబాద్, సిర్పూర్ (టి) కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. కక్షిదారులు కోర్టుకు హాజరై రాజీ చేసుకుంటే సంబంధిత కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల కేసులు, వ్యక్తులపై దాడి కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు, చిన్నచిన్న దొంగతనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు సహా ఇతర రాజీ పడదగు కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని ఎస్పీ వివరించారు. ఈ అవకాశాన్ని కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎస్పీ, ఫిర్యాదు దారులు మరియు నిందితులు తమ ఆధార్ కార్డుతో సంబంధిత కోర్టు లేదా నిర్ణయించిన ప్రదేశంలో హాజరుకావాలని సూచించారు. లోక్ అదాలత్‌ను వినియోగించు కోవాలనుకునేవారు సంబంధిత పోలీస్ స్టేషన్లు లేదా కోర్టు కానిస్టేబుళ్లను సంప్రదించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బాధితులకు ఇది మంచి అవకాశం అని, అందరూ ఈ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## అంధత్వ నివారణే లయన్స్ ఇంటర్నేషనల్స్ లక్ష్యం

ముఖ్య అతిథి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు




మంచిర్యాల, 18, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ సౌజన్యంతో, చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ ల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల అండ్ గోల్డెన్ జూబ్లీ లు సంయుక్తంగా మంగళవారం మంచిర్యాల లోని లయన్స్ భవన్‌లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో అర్హత గల 23 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలించగా 18 మందికి కంటి ఆపరేషన్స్ విజయవంతంగా నిర్వహించారు. వారు గురువారం . మంచిర్యాలకు తిరిగి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఇమ్మీడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు హాజరై మాట్లాడారు. అంధత్వ నివారణ లో భాగంగా 200 లకు పైగా దేశాలలో 50 వేల లయన్స్ ఇంటర్నేషనల్స్ క్లబ్బులు పనిచేస్తున్నాయని, అర్హులైన నిరుపేదలకు ఉచితముగా కంటి ఆపరేషన్స్ చేస్తున్నా మన్నారు. ఇప్పటి వరకు 320-జి జిల్లాలో గల రేకుర్తి కంటి ఆసుపత్రి ద్వారా 2 లక్ష లకు పైగా మందికి కంటి ఆపరేషన్స్ చేయించా మని,కంటి సమస్యలతో బాధపడుతున్న వారు లయన్స్ క్లబ్ లను సంప్రదించమని కోరారు.రేకుర్తి డాక్టర్లు చెప్పిన విధంగా కంటి చుక్కల మందులు వాడుతూ, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ కంటిని కాపాడుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఐ పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ మంచిర్యాల మరియు గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ లు చేస్తున్న సేవలను అభినందించారు.ఐ పేషెంట్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కంటి ఆపరేషన్ చేసిన రేకుర్తి డాక్టర్లకు,అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి, ఏ ఇబ్బంది లేకుండా మమ్మల్ని మంచిగా చూసుకున్న రేకుర్తి యాజమాన్యానికి, లయన్స్ క్లబ్బోళ్లకు దండాలయ్య అంటూ కృతజ్ఞతలు వారు తెలిపారు.ఈ సమావేశం లో గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు లయన్ డాక్టర్ కూరపాటి కిరణ్ కుమార్,మంచిర్యాల అధ్యక్షులు లయన్ కార్యూరి చంద్రమౌళి,జిల్లా కార్యదర్శి ఫర్ డయాబెటీస్ లయన్ కె. సుగుణాకర్ రెడ్డి, జోన్ ఛైర్పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్,మంచిర్యాల క్లబ్ కార్యదర్శి లయన్ పోటు సుధాకర్ రెడ్డి,సీనియర్ సభ్యులు వినయ్ కుమార్, రామాంజనేయులు,గోల్డెన్ జూబ్లీ క్లబ్ కోశాధికారి లయన్ సద్దనపు నరేష్ చందర్, ఉపాధ్యక్షులు లయన్ లతా జెట్టి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారికి కృతజ్ఞతలు



కొమరం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలు-2025 కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రశాంతంగా జరగడంలో బాధ్యత వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లను జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమురా యంలో గల కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 విడతలుగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్, పంచాయితీ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 18,డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):** 2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ %ఽ% యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు-2027, కృష్ణా పుష్కరాలు-2028 లను సురక్షితంగా, సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ %ఽ% యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్‌గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివృద్ధి, రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**మంచిర్యాల, 18, డిసెంబర్( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం పెద్దంపేట్ గ్రామ నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గురువారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన జాడి వెంకటేష్ ,ఉప సర్పంచ్ గాడిపెల్లి కవిత-రవి, వార్డు మెంబర్లు,జాడి బుచ్చమ్మ,రావుల రవీందర్,అర్క ప్రవీణ్,కొట్టాల లక్ష్మి-శ్రీనివాస్,కొండగురుల అనిల్ లను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వలసదారుల దినోత్సవ వేడుకలు



**జన్నారం, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య ఆధ్వర్యంలో దుబాయ్ దేశంలో అంతర్జాతీయ వలస దారుల దినోత్సవా న్ని గల్ఫ్ కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లెడ భూమయ్య చరవాణి ద్వారా మాట్లాడుతూ మానవ వలస అనేది ప్రాచీన కాలం నుండి కొనసాగుతున్న ప్రక్రియ అని వలసలకు, అభివృద్ధికి, మానవ వికాసానికి ఎంతో సంబంధం ఉందని అన్నారు. ఉన్న ఊరిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లడం వలస లకు ఒక కారణం కాగా, అధిక వేతనాలు మరింత మెరుగైన జీవం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లడం మరొక కారణం. పల్లెల నుండి పట్టణాలకు గాని, ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి గాని వెళ్లడా న్ని అంతర్గత వలసలు అంటారు. ఒకదేశం నుండి మరొకదేశానికి వెళ్లడాన్ని అంతర్జాతీయ వలసలు అంటారు. కోవిడ్ పరిస్థితుల వలన తెలంగాణ నుండి గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస కార్మికుల పరి స్థితి మరింత దిగజారిందని గల్ఫ్ నుండి హడావిడి గా వెళ్లగొట్టబ డిన కార్మికులకు జీతం బకాయిలు, ఉద్యోగ విరమ ణ ప్రయోజనాలు (ఎండ్ ఆఫ్ స ర్వీస్ బెనిఫిట్స్) రాబట్టుకోవడం కోసం 'జస్టిస్ ఫర్ వేజ్ తెఫ్ట్' అనే ఉద్యమం నడుస్తున్నది ఎన్నారైలు పంపే విదేశీ మారక ద్రవ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు మేలు జరుగుతున్నదని ప్రభుత్వాలకు ఎన్నారైల పెట్టుబడులపై ఉన్న ప్రేమ కార్మికుల సం క్షేమం పట్ల లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) ప్రవేశపెట్టాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండు చాలాకాలం గా అమలుకు నోచుకోలేద

# ఎల్లారం పంచాయతీలో భార్య సర్పంచ్.. భర్త ఉప సర్పంచ్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలం ఎల్లారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగిన కాతె నిలబాయి సర్పంచ్ పదవికి పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. గ్రామ ప్రజలు ఆమెపై నమ్మకం ఉంచి స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో, నూతన సర్పంచ్‌గా ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. అదే గ్రామ పంచాయతీకి సంబంధించిన వార్డు సభ్యుడిగా ఆమె భర్త సీతారం కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం ఉన్న సీతారం, ప్రస్తుతం ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామ పాలనలో అనుభవం, ప్రజలతో అనుబంధం ఉన్న నేతలుగా గుర్తింపు పొందిన ఈ దంపతులు కలిసి గ్రామానికి సేవలు అందించనున్నారు. భార్య సర్పంచ్‌గా, భర్త ఉప సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించడంతో గ్రామ అభివృద్ధిపై ప్రజల్లో ఆశలు పెరిగాయి. మౌలిక వసతుల కల్పన, తాగునీరు, విద్య, వైద్యం, పారిశుధ్యం వంటి రంగాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామని నూతన ప్రజాప్రతినిధులు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ పారదర్శక పాలన సాగిస్తామని, రాజకీయాలకు అతీతంగా గ్రామ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని కాతె నిలబాయి, సీతారం తెలిపారు. నూతన నాయకత్వంతో ఎల్లారం గ్రామం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందన్న ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.



# సంపూర్ణ అభివృద్ధి లక్ష్యంగా: అంకుసాపూర్ సర్పంచ్ టెకం గంగారాం విజయం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అంకుసాపూర్ సర్పంచ్ టెకం గంగారాం ని గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు, సామాజిక వ్యక్తులు, నాయకులు హాజరై అభినందనలు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ, సర్పంచ్ టెకం గంగారాం నేతృత్వంలో అంకుసాపూర్ గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించాలని, మౌలిక వసతులు, విద్య, వైద్యం, పారిశుధ్యం వంటి కీలక రంగాల్లో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంలో పాల్గొన్న గ్రామ ప్రజలు, నాయకులు సర్పంచ్ గారి విజయాన్ని అభినందిస్తూ, గ్రామ అభివృద్ధి, ప్రజాసేవలో ప్రతిభ చూపించి, అంకుసాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మరీ శ్రీను, మరీ రాజన్న, బండి సాయి, జాడి అశోక్, పి నారాయణ, తదితరులు ఉన్నారు

# 5వార్డ్ రూపు రేఖలు మారుస్తా, అభివృద్దే ముఖ్య లక్ష్యం



**ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డు సభ్యుని స్థానానికి పోటీ చేసిన అస్లంబిన్ అబ్దుల్లా బిన్ హత్రాష్ అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఘన విజయం సాధించి 5వ సభ్యుడి స్థానాన్ని సొంతం చేసుకున్నారు. అనంతరం వారు గెలిపించిన 5వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి 5వ వార్డుకు సేవలు చేయడానికి ఇప్పటివరకు రెండు సార్లు అవకాశం కల్పించారని అన్నారు 5వ వార్డ్ సభ్యుడు అస్లంబిన్ అబ్దుల్లా బీన్ హత్రాష్ మాట్లాడుతూ..నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించిన 5వ వార్డ్ ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం సేవలు చేస్తున్నానని అన్నారు. పేద ప్రజలకు అండగా, సామాన్య మానవునికి తోడుగా, మధ్యతరగతి వారికి ధైర్యంగా, ఉంటానని అన్నారు.వార్డు సమస్యలతో పాటు మండల సమస్యలను కూడా అనునిత్యం అందు బాటులో ఉండి ప్రభు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నానని అన్నారు. నేను చేస్తున్న సేవలను గుర్తించి ప్రజలు నాకు రెండోసారి సేవలు సేవ చేయడానికి అవకాశం కల్పించాలని అన్నారు.5వ వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీల సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.పిసి రోడ్ వేస్తానని అన్నారు.దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి పరిష్కరిస్తానని అన్నారు.5వ వార్డ్ రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడానికి నిరంతరం ప్రజల సలహాలు సూచనలు తీసుకొని 5వార్డుకు అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ముందు ఉంటా నని అన్నారు.శక్తి వంచనగా పని చేసి అభివృద్దే ముఖ్యలక్ష్యంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.

# బలిదానాలు వద్దు, పోరాటాల ద్వారాన బీసీ హక్కులు సాధిస్తాం

- సాయి చారి మృతికి తీవ్ర సంతాపం
- బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్
- బీసీ విద్యార్థి జేఏసీ నాయకుడు సల్మాన్ ఖాన్, నితీష్



**మంచిర్యాల, 18, డిసెంబర్( ప్రజా జ్యోతి ):** బీసీల హక్కుల కోసం, ప్రభుత్వాలు హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, రాజకీయ పార్టీల మోసాలకు నిరసనగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి చారి మృతి పట్ల మంచిర్యాల జిల్లా బీసీ విద్యార్థి జేఏసీ, బీసీ జేఏసీ, తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. మంచిర్యాల జిల్లా పట్టణం లో బీసీ విద్యార్థి జేఏసీ, బీసీ జేఏసీ, ఆధ్వర్యంలో గురువారం రాత్రి సాయి చారి మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ వివేకానంద స్వామి విగ్రహం ఓవర్ బ్రిడ్జి దగ్గర నుంచి ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి మాట్లాడిన బీసీ జేఏసీ నాయకులు సాయి మృతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు స్థానిక సంస్థలలో, విద్య,ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపించిన బిల్లును ఆమోదించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లు 9 షెడ్యూల్లో పెట్టి రక్షణ కల్పించాలని డిమాండ్ కూడా చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా సాయి కుటుంబాన్ని ఆదుకొని కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, అతని కుటుంబంలో భార్యకు ఉద్యోగం కల్పించాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని, లేనిపక్షంలో బీసీ ల హక్కుల కోసం, బీసీల రాజ్యాధికారం కోసం గ్రామ గ్రామాన తిరిగి చైతన్యవంతం చేసి మన ఓటు మన బీసీ లకు వేసుకోవాలి, రాబోయే రోజుల్లో బీసీ రాజ్యాధికారానికి తెలంగాణలో పునాదులు వేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హెచ్చరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా పల్లె భూమేష్, డా. నిలకటేశ్వర్, తులా మధుసూదన్, వేముల కిరణ్, విద్యార్థి నాయకుడు అఖిల్ బీసీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని దిష్టి బొమ్మ దగ్ధం

**చెన్నూర్ డిసెంబర్ 18(ప్రజాజ్యోతి):** పార్లమెంట్ లో మహాత్మ గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ గురువారం రోజున కాంగ్రెస్ నేతలు పట్టణంలోని పాత బస్టాండ్ లో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. దేశ చరిత్రలో ఈ రోజును ఒక చీకటి రోజుగా భావిస్తున్నామని పార్లమెంట్లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గాంధీని చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని వారు మండిపడ్డారు. గాడ్సే మహాత్మా గాంధీని శారీరకంగా హత్య చేశాడని, అయితే ఈ రోజు మోడీ ప్రభుత్వం ఆయన ఆలోచనలతో పాటు ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందని కోట్లాది పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ఎంత మాత్రం సరికాదని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఈర్ల నారాయణ, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు హజు, నవాజ్, బషీర్, పాతర్ల నాగరాజు, ఖలీల్, గజ్జెల అంకాగౌడ్, లింగంపల్లి మహేష్, రాజన్న కడవండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంకుసాపూర్ సమగ్ర అభివృద్ధికి టెకం గంగారాం భరోసా



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:** ఆకుసాపూర్ గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని గ్రామ సర్పంచ్ టెకం గంగారాం తెలిపారు. గ్రామంలో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, దీర్ఘకాలిక దృష్టితో పనిచేయాల్సిన అవసరాన్ని గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రచారపడ్డారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ పారదర్శక పాలనను కొనసాగించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాలు, విద్య, వైద్య రంగాల్లో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.౦గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరిస్తారని, గ్రామ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ టెకం గంగారాం తెలిపారు, ఆకుసాపూర్‌ను అభివృద్ధి బాటలో ముందుకు నడిపించేందుకు ప్రజల సహకారం కీలకం అని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## నదిమాబాద్ లో హనుమాన్, శివుని ఫోటోలను, పోల్స్ పెన్షన్ వైర్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని

**కౌటాల పోలీస్ స్టేషన్ లో ఎస్సై కు పిర్యాదుచేసిన,, అల్లూరి పెంటయ్య.**

**చింతలమానేపల్లి:డిసెంబర్ 18,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం నదిమాబాద్ పూజారి సురేష్ మీడియా ను ఆశ్రయించి మాట్లాడుతూ మేముతరతరాలు నుండి సర్వే నంబర్ నదిమాబాద్ శివా రులో గల 222నంబర్ భూమి 12ఎకరాలు అల్లూరి పెంటయ్య పేరట పట్టాఉందని, అందులో,కొంత భూమి కొంతమంది నాయకులు,మా అమాయకత్వన్ని ఆసరాగా చేసుకొని, రాజకీయ అండతో పట్టాలు,కబ్జా చేసుకున్నారని, ఇట్టి భూమిని వారసత్వంగా,సాగుచేస్తూ జీవనోపాధి గడుపు చున్న మని,ప్రస్తుతం పత్తి పంట ఉందని, ఈ భూమి పై అక్రమార్కులు, దళారుల కన్నేశారని. గతనవంబర్ నెలలో,గ్రామస్తులు, సర్పంచ్ లను, నాయకులను ఆహ్వానించి జెండా ఆవిష్కరణ చెసి హనుమాన్ మందిరం నిర్మాణం చేపట్టాగా భూమినాది,అంటూ ఒక నాయకుడు భూమి చుట్టూ ఉన్న పోల్స్,పెన్షన్ వైర్, జెండా వద్దఉన్న,హనుమాన్, శివుని పోటో లు చిందర వందర చేసిన గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఇట్టి విషయం పై కౌటాల పోలీస్ స్టేషన్ లో పోల్స్, ఫొటోలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. ఎస్సై ని వివరణ కోరగా అట్టి వ్యక్తి పై కేసు నమోదు చేశామని, . తహసీల్దార్ ను వివరణ కోరగాసానుకూలంగా స్పందించి ఇట్టి విషయం మా దృష్టికి వచ్చిందని, ఆర్ ఐ కు విచారణ చేయుటకు ఆదేశించారని అన్నారు. ఏది ఏమైనా మా భూమినిమాకు తెలియకుండా పట్టా చేసుకొని ఆక్రమించు టకు, కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్న వ్యక్తి కి గత సంవత్సరాల క్రితం అట్రాసిటీ కేసులు అయి కంప్రేమేజ్ ఐనరాని, మళ్ళీ అదే కక్షతో మా భూమిని కబ్జా చేయుటకు,గత అర్ధ రాత్రి ఎవరికి,తెలియకుండా పోల్స్, పెన్షన్ వైర్, ఫొటోలు ధ్వంసం చేశా రని,ఆ వ్యక్తుల వల్ల మా కుటుంబానికి ప్రాణహాని ఉందని పోలీస్ శాఖ, అధికారులు, నాయకులు, ప్రజాప్రతి నిధులు, మాకు రక్షణ కల్పించాలని, న్యాయం చేయాలని మీడియా ద్వారా వేడుకుంటున్నారు.



## ఓట్లు వేసి వార్డు సభ్యుడుగా ఎన్నుకున్న ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు

**సిర్పూర్(టి) గ్రామపంచాయతీ పరిధిలోని 7వ వార్డు అభివృద్ధే ముఖ్య లక్ష్యంగా పనిచేస్తా**

**7వ వార్డ్ మెంబర్ గా ప్రజలచే ఎన్నికైన సయ్యద్ మోయిజ్**



డిసెంబర్ 18, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 7వ వార్డు మెంబర్ గా సయ్యద్ మోయిజ్ ఘనవిజయం సాధించి 7వ వార్డులో సభ్యుడి స్థానాన్ని కైవాసం చేసుకున్నారు.అనంతరం వారు గెలిపించిన వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి వార్డు ప్రజలకు సేవలు చేసే సౌభాగ్యం కల్పించారని అన్నారు.అనంతరం 7వ వార్డ్ సభ్యులు సయ్యద్ మోయిజ్ మాట్లాడుతూ.. నన్ను నమ్మి నాపై విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన 7వ వార్డు ప్రజలకు అండగా తోడుగా,ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలుచేస్తానని అన్నారు 7వ వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు వేస్తానని అన్నారు. డ్రైనేజీల సమస్యలు లేకుండా చూస్తానని అన్నారు.సిసి రోడ్ల వేసి అన్ని రకాల సౌకర్యం కల్పిస్తానని అన్నారు.దాంతోపాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.ప్రజల సలహాలు సూచనలు తీసుకొని 7వ వార్డును అభివృద్ధి చేయడానికి శక్తి వంచన గా పని చేసి పారదర్శకతతో, జవాబుదారీతనంతో నిస్వార్ధంగా వార్డు అభివృద్ధే ముఖ్య లక్ష్యంగా ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు.ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.

## బాబాపూర్ గ్రామానికి నూతన సర్పంచ్ రాజన్న కు ఘన సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:** బాబాపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీ రాజన్న ని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజన్న గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమంపై ఉన్న నిబద్ధతతో ఈ విజయం సాధించడం గ్రామానికి గర్వకారణమని తెలిపారు. గ్రామ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలనే సంకల్పం, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు నడిపించాలనే దృక్పథం ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతుందని గ్రామవాసులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో రాజన్న నేతృత్వం మార్గదర్శకంగా నిలుస్తుందని, బాబాపూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్తులు రాజన్న కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన పాలన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



## రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి - జిఎం రాధాకృష్ణ..

**మందమర్రి, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి):** మందమర్రి 56వ రక్షణ వారోత్సవాలలో భాగంగా గురువారం సేఫ్టీ కమిటీ కన్వీనర్ ఎన్. దామోదర్ రావు జి.ఎం ఈ అండ్ ఏం సి.డబ్ల్యు.ఎస్ కార్పొరేట్, ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఏరియా వర్క్ షాప్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్. దామోదర్ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని అన్నారు. అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ పాటించడం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, తద్వార సంస్థకి, దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందని అన్నారు. సంస్థ మనుగడ ఉండాలి అంటే వందశాతం పని గంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుంది అని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థ యొక్క లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అన్నారు. ఏరియా వర్క్ షాప్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి ఒక సైనికుడిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని ప్రతి ఒక్కరు విధినిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా



ఉండాలని అన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన వారందరు సీనియర్ ఉద్యోగుల యొక్క సలహాలు, సూచనలు అడిగి తెలుసుకొని, రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో తప్పక పాటించాలని అన్నారు. పని స్థలాలలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగి గురైనప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రథమ చికిత్స పై ఫస్ట్ ఎయిడ్ మెంబర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియా వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తు ఉద్యోగులకు అర్థమయ్యేల ఏర్పాటు చేసిన లఘు నాటిక ప్రదర్శన అందరినీ ఆకర్షించుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, సేఫ్టీ కమిటీ సభ్యులు కె వెల్దారి, జి.దామోదర్, కె నాగేశ్వరరావు మెడికల్ సూపరింటెండెంట్, ఫస్ట్ ఎయిడ్ మెంబర్ కె.సుధాకర్, జి. నాగసాయి సందీప్, ఎం.బాలాజీ భగవతి జా, సీనియర్ అధికారులు, వర్క్ షాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు





**చింతలమానేపల్లి:డిసెంబర్ 18,(ప్రజా జ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నెపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కన్నెపల్లి గ్రామ నూతన సర్పంచ్ మోర్లె పార్వతి తనయుడు, యువ నాయకుడు మోర్లె పాండురంగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామంలో అన్ని మతాలు ఐక్యతతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగుదామని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జోసెఫ్ (షెరిన్), దుర్గం లాంచా,మోర్లె అనిత, గుర్లే నారాయణ, సెండే సోమయ్య, వశాకే లక్ష్మణ్, గ్రామ ప్రజలుందతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మహా మండల పూజ మహోత్సవం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ అయ్యప్పస్వామి మహా మండల పూజ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం శ్రీశ్రీశ్రీ కుమార్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో, గద్దం రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా సాగింది.ఉదయం అయ్యప్ప స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ, హారతి, మంత్రపుష్పం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ గణపతి హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం శాస్త్రప్రీతి (అన్నదానం) కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నప్రసాదం అందించారు. సాయంత్రం మహిళలచే ప్రత్యేక కుంకుమార్చన, దివ్య పదునెట్టాంబడి కలశ పూజ, మండల పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు, వివిధ రకాల పండ్లు, పూలతో విశేష అభిషేకం నిర్వహించగా, అశేష భక్తజనులు, అయ్యప్ప స్వాములు కనులారా దర్శించారు. తరువాత స్వామివారి విగ్రహాన్ని పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. 18 మెట్ల పూజలో భాగంగా కలశాలతో వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించి పడి ముట్టించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బూర్ల పవన్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు పాల్గొని పూజల్లో భాగస్వాములై స్వామివారి కృపను పొందారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం ముట్టడి





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 18,( ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం వేధింపులకు నిరసనగా ఏఐసీసీ,టిపీసీసీ ఇ చ్చిన పిలుపు మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బిజెపి జి ల్లా కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ముట్ట డించారు. ముందుగా కేంద్ర ప్రభు త్వం వైఖరికి నిరసనగా పట్ట ణాలలో నిరసన ర్యాలీలు ని ర్వహించారు. అనంతరం కా ర్యాలయాలను ముట్టడించి బి జెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చే శా రు. ఒకరకంగా కార్యాలయాలకు దూసుకుపోవడానికి ప్రయత్నించారు దీనిని పోలీసులు అడ్డుకొని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యాలయాలలోకి చొచ్చు కు వెళ్లేందుకు ప్రయత్నించిన నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా అక్రమ కేసులతో సోనియా గాం ధీ, రాహుల్ గాంధీ లను వేధిం పులకు గురి చేస్తున్న బీజేపీ కేం ద్ర ప్రభుత్వం ను కోర్టులు తప్పు పట్టడంతో బీజేపీ కేంద్ర ప్రభు త్వ అరాచకాలకు వ్యతిరేకంగా గురువారం ఆదిలాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయాన్ని ముట్ట డించారు. డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో చే పట్టిన ఈ నిరసనలో జిల్లా గ్రం థాలయ చైర్మన్ మల్లెపూల న ర్సయ్య, మాజీ ఎంపీ సోయం బాపురావు, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, టిపి సిసి మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ దామోద ర్ రెడ్డి, మావల మండల అధ్య క్షులు, మావల సర్పంచ్ ధర్మ పురి చంద్రశేఖర్, గుడి హత్నూ ర్ మండల అధ్యక్షులు మల్యా ల కరుణాకర్, టౌన్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, యూత్ కాంగ్రె స్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌ డ్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గో వర్ధన్ రెడ్డి, వాసిం రంజాని, అ డేళ్ళ, వాసిం, అసిఫ్, మోసిన్, దోసలి సంతోష్, అలీం , రొడ్డ ప్రదీప్, ఫహీమ్, గంగన్న, ఆరే గంగన్న, రవి, రహీం, రహీం ఖా న్, సమీ ఉల్లాఖాన్ తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా బిజెపి కార్యాలయ ముట్టడి కి ప్రయత్నించిన నేతలను అరె స్ట్ చేసిన పోలీసులు మావల పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ కేంద్రంలో ని బీజేపీ ప్ర భుత్వం గాంధీ కుటుంబ గౌర వం తగ్గించడం కోసం గాంధీ కు టుంబం పై నేషనల్ హెరాల్డ్ పే రుతో అక్రమ కేసులు పెట్టి గత పది సంవత్సరాలుగా వేదించె ప్రయత్నం చేస్తోందన్నారు. మో డీ ప్రభుత్వం పరిపాలించడం చేత కాక ప్రతిపక్షాన్ని ఎదుర్కొ నే ధైర్యం లేక ఇడి, సిబిఐ, వం టి సంస్థల ని ఉపయోగించి ప్ర తిపక్షాలని అణచి వేయాలని చూస్తోందని ఆరోపించారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ జాతీ య నాయకుల పై వేధింపుల ను మానుకోవాలని లేనట్లయి తే ఆందోళనను మరింత తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

# నూతన సర్పంచులను సత్కరించిన రాజ్ గోండ్ సేవా సమీ తి నాయకులు



**సిరికొండ, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచు లను రాజ్ గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. సిరికొండ మండల కేంద్రంలో గు రువారం నూతన సర్పంచ్ లు ఉపసర్పంచ్ ల ప్రత్యేక సమా వేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన స ర్పంచ్, ఉప సర్పంచ్ లు అంద రిని శాలువాలు కప్పి సత్క రిం చారు. ఇదే ఉత్సాహంతో వ చ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా విజయ డంకా మ్రోగిం చాలని పిలుపు నిచ్చారు. పల్లే ల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆద రిస్తున్నారని, దీనికి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలే నిదర్శనం అని అన్నారు. దీని ని ప్రజలలో వమ్ము కాకుండా కాపాడుకునే బాధ్యతను ఇటీ వల గెలిచిన సర్పంచులు,ఉప సర్పంచులు తీసుకోవాలని, స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జె డ్పిటిసి ఎన్నికలను కూడా ఎ దుర్కొని, విజయడంకా మ్రోగిం చి ప్రభుత్వానికి కానుకగా ఇ వ్వాలని, గ్రామాలను, మండ లాల ను అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసుకోవాలని పిలుపు ని చ్చారు. ఈ సందర్భంగా నూత నంగా గెలిచిన సర్పంచులు మాట్లాడుతూ గ్రామస్తుల ఆశ యాలను తాము వమ్ము చేయ కుండా అభివృద్ధికి బాటలు వే స్తామని, గ్రామాల్లో అన్ని ప్రభు త్వ శాఖలకు చెందిన అభివృ ద్ధి కార్యక్రమాలను కొనసాగి స్తూ ప్రజాసంక్షేమం కోసం పా టు పడతామని హామీ ఇచ్చా రు. తమపై విశ్వాసంతో గెలిపించిన ప్రజల ఆశయాలను ఏమాత్రం వమ్ము చేయమని అన్నారు. తమపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు ఈ సంద ర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిమ్మ రాయి సెంటర్, రాజగోండ్ సేవా సమి తి ఆధ్వర్యంలో సిరికొండ మం డలంలోని అన్ని గ్రామాల స ర్పంచ్ లను ఉప సర్పంచ్ లను సన్మానించి సత్కరించారు. రి మ్మ సార్మేడి తొడసం అమృత్ రావు, రాజగోండ్ సేవా సేవా స మితి అధ్యక్షులు కుమ్ర యాద వ్ రావులు, సైతం శాలువాల తో సన్మానం చేసి నూతన స ర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. మా జి జడ్పీటీసీ సభ్యురాలు కుమ్ర చంద్రకళ-రఘురాం, రిమ్మ మా జి సర్పంచ్ పెందూర్ అనిల్ కు మార్, కాంగ్రెస్ పార్టీ నా యకు లు కంచం లక్ష్మన్, రషీద్, తొడ సం భూపతి, చిన్నయ్య, దేవ రావు, నాగోరావ్, యాదవ్ రా వు, తెలంగారవు, లక్ష్మన్, తది తరులు పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని గ్రామపంచాయ తీ సర్పంచ్ లు బొడ్డు దత్తాత్రి, జాదవ్ దినేష్, గణపతి, ప్రవీ ణ్, దీపక్, లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన స్వ తంత్ర సర్పంచ్

**నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ తోనేసాధ్యం**

**గ్రామాన్ని అన్ని విధాలుగా అ భివృద్ధి చేసే బాధ్యత నాది**

**బంధం రేగడ్ సర్పంచ్ జీవన్**

**నేరడిగొండ, డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి):** నెరడిగొండ మండలంలోని బంధం రేగడ్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ గా గెలుపొందిన బర్దా వల్ జీవన్, ఉప సర్పంచ్ ఆ త్రం భీంరావ్, యూత్ లీడర్ చౌహన్ గోవింద్ బుధవారం సాయంత్రం బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ జీవన్ మాట్లా డుతూ బోథ్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం అనిల్ జాదవ్ తోనే సాధ్యమని బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరి గిందన్నారు. అనంతరం ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ బంధం రేగడ్ గ్రామ అభి వృద్ధి తన బాధ్యత అని అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు.

# కోతులను తరిమేందుకు చింపాంజీ వేషం

**నూతన సర్పంచ్ కొత్త ఐడియా ప్రశంసించిన లింగాపూర్ గ్రామస్తులు**

**కడెం,డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):** కోతుల బెడద నుండి ప్రజలకు విముక్తి కలిగించడం కోసం గ్రామ సర్పంచ్ కొత్త ఐడియా సృష్టించాడు. కర్రలతో కొట్టడం, ట పాసులు పెంల్చుతూ భయ పెట్టించడం, కరెంట్ షాకులతో చంపడం లాంటి క్రూరమైన హింసా చర్యలకు పాల్పడ కుండా వాటి ధోరణిలోనే కోతుల ను గ్రామం నుండి బయటకు పంపించే కొత్త మార్గాన్ని ఎంచు కున్నాడు. గ్రామానికి కొత్తగా ఎన్నికైన సర్పంచ్ తన కొత్త విధానాన్ని గ్రామస్తులకు చూపించాడు. అందరూ ఆశ్చర్యపోయే విధంగా కోతులను సునాయాసంగా గ్రామం నుంచి తరిమేశాడు. ఎలాంటి మెన్ పవర్ ఉపయోగించకుండా, ఏలాంటి ఖర్చు లే కుండా, ఏకాకిగా కోతుల స్నీం టిని గ్రామం నుంచి పార ద్రోలాడు. ప్రజల కోసం కోతుల బెడద నుంచి ప్రజలను విముక్తి కలిగించడం కోసం ఈ సర్పంచ్ ఎంచుకున్న సునాయాస కొత్త విధానాన్ని పలువురు ప్రశం సించారు. నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ గ్రామ సర్పంచ్, నాయకులు సరికొత్త ఆలోచనలతో, కోతులను భ యపెట్టి తరిమేందుకు విచిత్ర అటవీ జంతువు వేశం వేశారు. గ్రామ సర్పంచ్ కుమ్మరి రంజిత్ ప్రత్యేకంగా కోతులను తరిమే సేందుకు చింపాంజీ వేషం వేసి గ్రామం అంత తిరుగుతూ కో తులను తరిమి కొట్టాడు. ఎ లాంటి లాఠీ, కర్ర ఉపయోగించ కుండా నే చింపాంజీ వేషాధార ణతో కోతులను తరిమి వేసి గ్రామస్తులకు తాత్కాలిక ఉప శమనం కలిగించాడు. నూతన గ్రామ సర్పంచ్ చింపాంజీ వేషా ధారణ హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటివరకు మనుషులను భయపెట్టే చింపాంజీ లని మా త్రమే చూశాం కానీ ఇక్కడ మాత్రం కోతులను భయ పెట్టేందు కు చింపాంజీ వేశం వేయడం తొ పలువురు సర్పంచ్, ఉప సర్పంచ్ కమ్మల లక్ష్మి,స్వామి, వార్డ్ మెంబర్లు మాదాసు సంయుక్త రాజేందర్, సుతారి రాజే శ్వర్, కలకుంట్ల నరేష్, గర్క రాజేష్ లను అభినందించారు.



# 24న ఆదిలాబాద్ కలెక్టరేట్ లో మీ డబ్బు- మీ హక్కు కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి):** క్లెయిమ్ చేసుకోని ఆర్థికపర మైన ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "మీ డబ్బు %-% మీ హ క్కు" కార్యక్రమం లో భాగంగా ఈ నెల 24న ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రత్యేక శిబిరం నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొన సాగనుందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వ ర్యంలో దేశవ్యాప్తంగా జరుగు తున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4న గు జరాత్ గాంధీనగర్‌లో ప్రారం భించారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు ఇది కొనసాగ నుంది. ఈ కార్యక్రమంలో భా గంగా, సంవత్సరాల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపా జిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆస్తులను వాస్తవ యజమానులు సులు వుగా పొందేందుకు ప్రత్యేక ఏ ర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలి పారు. ప్రజల సొమ్ము యాజ మానులకు వెళ్లాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం ని దర్శనమని పేర్కొన్నారు. ఆర్బి ఐ, ఐఆర్డీఐఏ, పీఎఫ్ఆర్డీఏ వంటి జాతీయ స్థాయి సంస్థ లు, బ్యాంకులు, బీమా కంపెనీలు ఉమ్మడిగా శిబిరాలను ని ర్వహిస్తున్నాయని తెలిపారు. ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పా టు, అవసరమైన పత్రాల పరి శీలన, ధృవీకరణ చేసుకోవచ్చు ని వివరించారు. జిల్లా వ్యాప్తం గా ఎన్నో కుటుంబాలకు తెలి య కుండానే ఆర్థికపరమైన ఆ స్తులు మిగిలి ఉండే అవకాశం ఉందని, ఈ శిబిరం ద్వారా ప్ర జలు తమ ఆస్తుల వివరాలు తెలుసుకుని, చట్టపరమైన ప్ర క్రియను పూర్తి చేసుకుని, క్లెయి మ్ చేసుకోవాలని సూచించా రు. ముఖ్యంగా బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు ఉన్న పౌ రులు, ఆర్బిఐ ఉద్గం వెబ్‌సైట్ ద్వారా సులభంగా వివరాలు సేకరించి, తదుపరి చర్యలు తీ సుకోవచ్చని సూచించారు.

**వెబ్‌సైట్:**

https://udgam.rbi.org.in ఆర్థిక ఆస్తుల వారసత్వం, చి రునామా మార్పులు, వయో ధికులు, నిర్జీవమైన బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ చేయ కుండా ఉండిపోయాయని, ఈ కార్యక్రమం ద్వారా వాటిని తి రిగి యాజమానులకు చేరవే యడం ప్రధాన లక్ష్యమని చె ప్పారు. జిల్లా ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసు కుని, తమ ఆస్తులు తనిఖీ చే సుకుని, తగిన పత్రాలతో శిబి రంలో పాల్గొనాలని జిల్లా కలె క్టర్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో చలి తీవ్రతదా పాఠశాలల్లో పని వేళల మార్పు



**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 18,( ప్రజా జ్యోతి):** జిల్లాలో తీవ్ర చలి వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్న నే పథ్యంలో పాఠశాల సమయా ల్లో మార్పులు చేస్తూ జిల్లా కలె క్టర్ రాజర్షి షా గురువారం ఉత్త ర్వులు జారీ చేశారు. ఇండియ న్ మెటీరియాలజికల్ డిపార్ట్ మెంట్ నివేదిక మేరకు జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణ నీ యంగా తగ్గిన నేపథ్యంలో, వి ద్యార్థుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మా ర్పులు అమలు చేస్తున్నట్లు కలె క్టర్ తెలిపారు. ప్రస్తుతం అమ ల్లో ఉన్న ఉదయం 9.00 గంట ల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పాఠశాల సమ యాలను సవరించి, ఉదయం 9.40 గంటల నుంచి సాయం త్రం 4.30 గంటల వరకు కొన సాగేలా నిర్ణయించారు. ఈ మార్పులు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హై స్కూళ్లకు వర్తిస్తా యని పేర్కొన్నారు. అన్ని మం డల విద్యా అధికారులకు, ప్ర భుత్వ, ఎల్బీ, కేజీబీవీ, మో డల్ హై స్కూళ్లు, అలాగే ప్రైవే టు విద్యాసంస్థల ప్రధానోపా ధ్యాయులు ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్గ ద ర్శకాలను పాటించకపోతే సం బంధిత అధికారులపై కఠిన చ ర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఈ ఉత్తర్వులు వెం టనే అమల్లోకి వస్తాయని, పా ఠశాల సమయాల మార్పుల అమలును విద్యాశాఖ పర్య వేక్షించనుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఈ నెలాఖరులోగా ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి):** ఈ నెలాఖరులోగా ఆయిల్ ఫా మ్ మొక్కల సాగు యొక్క జి ల్లా లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబం ధిత అధికారులను ఆదేశించా రు. గురువారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ఆయిల్ ఫా మ్ సాగు, యూరియా ఫర్టిలైజ ర్ బుకింగ్ యాప్, ఇతర అంశా లపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ మొక్కల సాగు జిల్లా లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తిచేయా లని అధికారులను ఆదేశించా రు. జిల్లా లక్ష్యం 2500 ఎక రాల విస్తీర్ణం కాగా ఈ సంవత్స రం ఇప్పటివరకు 386 ఎకరా లు మాత్రమే ఆయిల్ ఫామ్ సాగు చేయడం జరిగిందన్నా రు. మండలాల అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించి ఆయిల్ ఫా మ్ మొక్కల నాన్ సబ్సిడీ, డ్రి ప్ ఇరిగేషన్ సబ్సిడీ, నాన్ స బ్సిడీ డిడి లు ఈ నెలాఖరు లోగా సమర్పించాలని ఆదేశిం చారు. కంపెనీల నుండి రైతుల కు మద్దతు అందించాలని, క్షేత్ర స్థాయి సిబ్బంది రైతులకు అవ గాహన కల్పించాలని అన్నా రు. అంతకుముందు జిల్లాలో ఆయిల్ పామ్ విస్తీర్ణం విస్తరణ తక్కువగా ఉండటానికి వర్షా ధార పరిస్థితులు, నీటి కొరత, అడవి జంతువుల వల్ల కలిగే నష్టం, వంటి వివిధ కారణాల ను అధికారులు, కంపెనీల ప్ర తినిధులు కలెక్టర్ కు వివరిం చారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షిస్తూ, రైతులకు యూరియా ఇబ్బం దులు తగ్గించడానికి ప్రభుత్వం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ తీసు కురావడం జరుగుతుందని, ఈ నెల 20 వ తేదీ నుండి యాప్ అందుబాటులోకి వస్తుందని తె లిపారు. షాప్ ల వద్ద వాలంటీ ర్లు, మండల వ్యవసాయ విస్త రణ అధికారుల ద్వారా రైతు లకు యాప్ పై అవగాహన క ల్పించడం జరుగుతుందని తెలిపారు. డీలర్ వివరాలు తో



స్టాక్ వివరాలు యాప్ లో కని పిస్తాయని, రైతులు ఇంటివద్ద నుండే యూరియా బుకింగ్ చే సుకోవచ్చన్నారు. మొబైల్ నం బర్ ఓటిపి తో లాగిన్ అవు తుందని, పట్టా పాస్ బుక్, పంట, సంబంధిత వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, బుకింగ్ అనంతరం 24 గంట ల్లో రైతు సరుకును తీసుకు వెళ్లావలసి ఉంటుందన్నారు. సమస్యలు ఎదురైతే వ్యవ సాయ విస్తరణ అధికారులు తెలియజేసి నివృత్తి చేసుకోవ చ్చని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా ఉద్యాన వన అధికారి నర్సయ్య, జిల్లా సహకార అధికారి మోహన్, వ్యవసాయ, ఉద్యానవన విస్త రణ అధికారులు, ఆయా కంపె నీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ట్రైనర్ల శిక్షణతో ఎన్నికలు ప్రశాంతం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఎన్నికల అధికారులకు సన్మానం**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి):** మాస్టర్ ట్రైనర్ల శిక్షణ వల్లనే ఆదిలాబాద్ జిల్లాలో పంచా యతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. జిల్లాలో మూడు విడ తలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావు గా, విజయవంతంగా పూర్త య్యాయని, ఎన్నికల ప్రక్రియ లో కీలకమైన పోలింగ్ అధికా రులు, రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, మైక్రో అ బ్జర్వర్లు, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలకు సమగ్రమైన శిక్ష ణనందించిన మాస్టర్ ట్రైనర్ల సేవలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేకంగా ప్రశంసించారు. మూడు విడతలలో నిర్వహిం చిన ఎన్నికలు ఎటువంటి అ వాంతరాలు లేకుండా పూర్తి కా వడానికి మాస్టర్ ట్రైనర్ల శిక్షణ ఎంతో తోడ్పడిందని పేర్కొన్నా రు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రై నర్లు గురువారం క్యాంపు కా ర్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను సన్మానించారు. ఎన్నికల నిర్వా హణలో భాగస్వామ్యమై నిరం తర శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించి, గ్రామపంచాయతీ ఎ న్నికలు పారదర్శకంగా సాగడా నికి శిక్షణ కీలక పాత్ర పోషిం చిందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, మాస్టర్ ట్రైనర్లు ల క్ష్మణ్, రమాకాంత్, రాజశేఖర్, ఆశన్న, ట్రైనింగ్ కోఆర్డినేటర్ మనోహర్ తదితరులు పాల్గొ న్నారు.



# ఘనంగా శివాలయం వార్షికోత్సవం







### శివ నామస్మరణతో మార్మోగిన ఆలయం

### దేవుళ్ళ పెళ్లి ఇంత ఘనంగా జరిగేనా

### అన్ని తానై కార్యక్రమంలను నడిపిన గ్రామ సర్పంచ్

**నిర్మల్, డిసెంబర్ (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా లో శివాలయం 5 వ వార్షికోత్సవం ఆలయ పూజారి ప్రహల్లాద్ శర్మ ఆధ్వర్యంలో గాడిచర్ల. గౌతమ్ శాస్త్రి పర్య వేక్షణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రెండు రోజుల వార్షికోత్సవాలలో భాగంగా మొదటి రోజు గణపతి, గౌరీ పూజ, స్వస్తి పుణ్యాహవచనం, రక్షా బంధన ధారణ పూజ, ఆలయ ప్రోక్షణ, స్థాపిత చతుషష్టి యోగిని , వాస్తు , నవగ్రహా, క్షేత్రపాలక, ఏక లింగ భద్ర మండపాల ఆరాధన షోడష ఉపచార పూజ, శివునికి పంచ సూక్తాలు, రుద్రాభిషేకం, స్థాపిత మండప హావనం, భేరి పూజ, వృషభ ఆరోహనం, కల్యాణం, సంతానం కొరకు వృషభ ముద్దల ప్రసాదం తో మొదటి రోజు పూర్తి అయింది, రె%శీ%డవ రోజు గణపతి, గౌరీ పూజ, కర్మణ పుణ్యాహవచనం, స్థాపిత మండప షోడాష ఉపచార పూజ, స్థాపిత మండప హావనం, జయాది హెూమం, ఆలయ బలి, క్షేత్ర పాలక బలి, పూర్ణా హుతి, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, అన్న ప్రసాద వితరణ,పల్లకి సేవా, స్వామివారికి మహా హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ తో వార్షికోత్సవం ముగిసింది, ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో సిర్గ. రాఘవేంద్ర శర్మ, ప్రశాంత్ శర్మ,, గ్రామ సర్పంచ్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడి పూజ

### మారు మ్రోగిన అయ్యప్ప నా మస్మరణం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కుటుంబ సమేతంగా గురువారం తన క్యాంప్ కార్యాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సమే తంగా అయ్యప్ప స్వామికి ప్ర త్యేక పూజలు చేశారు. ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం అయ్యప్ప నామస్మరణ తో మా రు మ్రోగింది. అయ్యప్ప స్వా ముల భజనలు, కీర్తనలతో క్యాంప్ కార్యాలయం భక్తి పార వశ్యంలో మునిగి పోయింది. నియోజకవర్గ ప్రజలందరూ ఆ యురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ఎమ్మెల్యే ప్రార్థిం చారు. ఈ పూజలో స్థానిక గు రుస్వాములు, మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.







# జంగుబాయి ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి

### ఉట్నూర్ సమగ్ర గిరిజనాభి వృ ద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యు వరాజ్ మర్మాట్

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి):** జంగుబాయి ఉత్సవాలను స మర్థవంతంగా నిర్వహించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభి వృ ద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యు వరాజ్ మర్మాట్ అన్నారు. గురు వారం ఉట్నూర్ సమగ్ర గిరిజ నాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధి కారి ఛాంబర్ లో జంగుబాయి దేవస్థాన కమిటీ ప్రతినిధులతో కలిసి ఉత్సవ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన కుమ్రంభీమ్ ఆసిఫాబా ద్ జిల్లా, కెరమెరి మండలంలో దీపస్వరూప కార్యక్రమాలతో ప్రారంభమయ్యే ఉత్సవాలలో 30వ తేదీన మహాపూజ ఉం టుందని తెలిపారు. జనవరి 17 న ముగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన జంగుబాయి ఉత్స వాలను ప్రశాంత వాతావర ణంలో సంతోషంగా జరుపు కో వాలని, ఉత్సవాలకు హాజర య్యే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అవసర మైన ఏర్పాట్లు చేయాలని తె లిపారు. ఈ కార్యక్రమంలో జం గుబాయి దేవస్థాన కమిటీ ప్రతి నిధులు, సిబ్బందిపాల్గొన్నారు.

# కోర్టు తీర్పుతో ప్రజాస్వామ్యం గెలిచింది

**ఖానాపూర్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి ):** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ పై ఈడీ పెట్టిన కేసులను సుప్రీంకోర్టు కొట్టివేయడం శుభ పరిణామం అని దీంతో ప్రజాస్వామ్యం గెలిచిందని ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నేషనల్ ఫెరాల్డ్ కేసులో సుప్రీంకోర్టు సోనియా గాంధీ పై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టిన కేసును తప్పు పట్టి న సందర్భంగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్ర స్థానిక గాంధీ పార్కులోని గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిజెపి పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. స్వయంగా సుప్రీంకోర్టు బిజెపికి మొట్టికాయలు వేయడం హర్షనీయమని అన్నారు. బిజెపి అవలంబిస్తున్న విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నాయని రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే బిజెపి లక్ష్యమని అన్నారు. దేశంలోనే పేదలందరినీ ఆదుకోవడం కొరకు జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పెట్టి కూలీలందరిని ఆదుకుంటే అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల బొజ్జు పటేల్ ఆగ్రహం వెల్లుబుచ్చారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు కుట్ర పన్నుతోందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమున్దలి, సారంగాపూర్ మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

